తలతో అసహ్యంగా వుంటుంది. వ్యవసాయపు కూలిపని చేసుకొని ఆమె, భర్త యీ పెద్దయింటిలో నౌకరీ చేసి, తెచ్చుకున్న ధాన్యంతో కాలంగడపాలి. సిమ్మన్నకు ప్రక్కవాడేమనుకున్నది అక్కర్లేదు. ఒకడి జోలికిపోడు — ఒకడిచేత ఒకమాట అనిపించుకోడు. మొగవాళ్ళకుండే పౌరుషాలులేవు, మోటుదనంలేదు. బహు నెమ్మదైన మనిషి. ఇంటియజమాని వీడి వినయాన్నీ మంచినీ గౌరవించాడు. ఎవరికీ యివ్వని స్వాతంత్రం ఇచ్చాడు. ఇంటి యిల్లాలికి, సిమ్మన్నలో మిగతా మగవాళ్ళలో లేని అందమేదో అగుపించింది. ఇన్నాళ్ళూ తను కోరుకున్నదేదో దొరికినట్లు, ఎదురుచూస్తున్న మనిషి వచ్చినట్లు, స్త్రీమూర్తి అయిన ఆమె కంటికి సిమ్మన్నలో గోచరించింది —

పద్మం, కోరిజాలరివాని భుజానికి తాకింది. బ్రతికిన బ్రతుకు తలుచుకుని జాలరి అది తప్పించుకొని చేపలు పట్టుకోసాగాడు. బాగా పిప్పారి భ్రమ పెట్టింది ఆ ముగ్ధ. ఆ అందాన్ని చూడగానే జాలరిలో దాగున్న, అణుచుకుంటున్న రసానుభూతి పొంగి పొరింది. అప్పటికీ ప్రయత్నించాడు కాని యెదురీద లేకపోయాడు. అప్యాయంగా ఆ పువ్వు తాకి చేతులలో చుట్టివేశాడు. హృదయానికి హత్తుకున్నాడు. తుమ్మెద ఝుమ్మంటూ వచ్చి వెంట తరిమింది. ఆలుబిడ్డలను, బ్రతుకు తెరువును మరచిపోయి ఖిన్నవదనంతో చెరువు గట్టు మీద సమయంకోసం వేచివున్నాడు. చీకటిపడింది. తుమ్మెద అప్పటికిగానీ పద్మాన్ని వదల్లేదు. మెల్లగా చెరువులో దిగి యీదుకుంటూ వెళ్ళాడు. నక్షత్రపు వెలుగులో అర్ధనిమీలితనేత్రయై యెదురు చూస్తున్న ప్రేయసి దగ్గరకు వెళ్ళాడు. ఆమె యేడ్చింది. ఆ

